Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 220 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :220 | బుధవారం 6 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి

హజ్ యాత్రకు ఇప్పటి వరకు 2,222 దరఖాస్తులు

మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం - మిగతా3లో

## పీ4.. పేద కుటుంబాలకు

# పెద్ద అండ

- సంక్షేమం, సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని
- పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం
- సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం
- మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, - మిగతా3లో



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

- మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం
- మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరిక
- 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది.
- ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్

2

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా

## పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.



## రాహుల్ వ్యాఖ్యలు సరైనవే

- ఇండియా కూటమి పార్టీల నేతలు!
- రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మందలించిన సంగతి తెలిసిందే.
- జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని
- రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది.
- రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారు



## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు

- ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే.
- దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉంది
- స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది.
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

## తప్పుడు సాక్ష్యాలతో కేసులు..

# బాబు పాలనంతా అన్యాయమే

- న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు
- తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారు
- పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది
- న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు
- పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు
- న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం
- చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం.. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ, తప్పుడు కేసుల్లో బాధితుల తరఫున న్యాయవాదులు నిలబడాలన్నారు. న్యాయవాదుల సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు అంటూ హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్.. 'రాష్ట్రంలో ప్రత్యేకమైన - మిగతా3లో



## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

- మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
- రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.

## మరింత కొత్తగా.. వినూత్నంగా

# రేషన్ కార్డ్స్ అందిస్తాం

- రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ
- ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయి
- రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం
- నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. - మిగతా3లో



## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



- గ్రామంపై విరిగిపడిన కొండచరియలు..
- 60 మంది గల్లంతు
- మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి.
- గ్రామం మొత్తాన్ని తుడిచిపెట్టాయి. ఇళ్లన్నీ ధ్వంసమయ్యాయి.
- అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ముమ్మరం
- ఖీర్‌ఘడ్‌లో నీటి స్థాయిలు భారీగా పెరుగుతున్నట్లు ఉత్తరకాశీ పోలీసులు వెల్లడి

## యూపీఐ రికార్డు...

- ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది
- భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది



మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక





## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 05:**
సమాచార హక్కు చట్టంపై 2005 ఎంపీడీవో లీలా మాధవి అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల పరిపాలన భవనంలోని ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాలు నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాన్య ప్రజలకు కావలసిన ప్రభుత్వ పథకములు వివరములు సమాచార హక్కు చట్ట ప్రకారం అడిగితే 30 రోజులు లోపల సంబంధిత అధికారులు ఇవ్వాలన్నారు అనంతరం సమాచార హక్కు చట్టం 2005 గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ షబ్బీర్ అహ్మద్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నాగేశ్వర రాజును సన్మానించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 05:**
రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నగలపాటి నాగేశ్వరరాజును జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ సన్మానించి సత్కరించారు.. ఈ సందర్భంగా నాగేశ్వరరాజు మాట్లాడుతూ నేను తెలుగుదేశం పార్టీ క్షత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు నా సేవలను గుర్తించి రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అలాగే మంత్రి లోకేష్ బాబుకి ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వర రాజును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జెయ్ చంద్ర నాయుడు, యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ కార్వేటి నగరం మండల అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, పార్లమెంటరీ సెక్రటరీ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ చిరంజీవి, జనసేన ఉపాధ్యక్షుడు చందు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు05:**
అన్నమయ్యజిల్లా పీలేరు రాష్ట్రంలో వర్కింగు జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు వెంటనే జారీచేయడం సహా జర్నలిస్టుల పెండింగు సమస్యలు పరిష్కరించాలని పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మల్లెల జాకీర్, చంద్రశేఖర్‌రాజు మండల శాఖ పాత్రికేయులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తహాసీల్దార్ వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్లు జారీచేయడంలో అనవసర జాప్యం చేస్తుందన్నారు. అక్రెడిటేషన్ లేక పోవడంతో జర్నలిస్టులు పలుసదుపాయాలను పొందలేకపోతున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## పీజీ విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ఆటంకంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ పలమనేరు పట్టణ నూతన కమిటీ ఎన్నిక



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05:**
స్థానిక పలమనేరు పట్టణంలోని ఒక కలాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ పలమనేర్ పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమితి సభ్యులు మున్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పేద విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేసి పేద విద్యార్థులకు పీజీవిద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.పలమనేరు నియోజక వర్గంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్స్లో నెలకొన్నటు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. అనంతరం మునుపు ఏఐఎస్ఎఫ్ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శిగా పని చేస్తున్న షేక్ బాబుని ఏఐఎస్ఎఫ్ నుండి తొలగిస్తూ నూతన కమిటీ పట్టణ అధ్యక్షులుగా భరత్, కార్యదర్శిగా శిరీష, ఉపాధ్యక్షులుగా మౌనిక, వరలక్ష్మి,రాఘవేంద్ర సహాయ కార్యదర్శిగా వినయ్, హరీష్, దివ్య, కోశాధికారిగా జుబియా, గర్ల్సకన్వీనర్‌గా సమీనా గర్ల్స్ కొకన్వీనర్‌గా జాస్మిన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తాం

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05:**
కుప్పం కొత్తపేట అభివృద్ధిపై 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్‌ల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి గంగమాంబ దేవాలయం నందు చర్చ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టీటీడీ పాలకమండలి సభ్యులు శాంతారామ్ లు హాజరయ్యారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా కుప్పం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు పట్టణఅభివృద్ధి కార్యక్రమాలను, సుందరీకరణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కొత్తపేటలో ప్రధాన రహదారి అయిన నేతాజీ రోడ్డు, పెద్దపల్లి గంగమాంబ దేవాలయ వీధులను విస్తరింప చేయడానికి నిర్ణయించినట్టు తెలిపారు. రోడ్ల విస్తరణకు స్థానిక దుకాణదారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కొత్తపేట వాసులు ముందుగా కొత్తపేట అభివృద్ధికిప్రత్యేక చొరవ చూపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రాంత పరిధిలో రోడ్ల విస్తరణకు తమ నివాస గృహాలను, వ్యాపార కేంద్రాలను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, కొత్తపేట అభివృద్ధికి చేపట్టబోవు ఎలాంటి కార్యక్రమాలకైనా తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర పాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, 11వ క్లస్టర్‌కో ఇన్చార్జి తిరుమగళ్,యూనిట్ ఇంచార్జి డికెపల్లి మణి, కొత్తపేట వాసు, తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రలోభాలు పెట్టి పార్టీలోకి చేర్చుకోలేదు వైకాపా : నాగభూషణం రెడ్డి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు05:**
మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకురప్పల్లికి చెందిన కుమార్‌రాజు ఈనెల 3న వైకాపాలో చెర్రీ మరల సొంతగూడు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ క్రమంలో ప్రోలోపాలకు ఆకర్షణకు లోనై వైకాపాల చేరానని కుమార్ రాజు పేరుకొని మరల తెలుగుదేశం పార్టీలోకి చేరారు. దీంతో వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా మండలాధ్య క్షుడు నాగభూషణం రెడ్డి, మాట్లాడుతూ ఇటీవల కాలంలో నాలుగు రోజులుగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ అన్న నినాదంతో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో పర్యటిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో కుమార్ రాజా తమ పార్టీ విధివిధానాలను గుర్తించి ఆకర్షితులై పార్టీలో చేరారని ఇందులో ఎలాంటి ప్రలోభాలు ఆకర్షణలు లేవని ఆయన అన్నారు. వైకాపా అధికారంలో లేదని అలాంటప్పుడు తాము ప్రలోభాలకు ఎలా గురిచేస్తామని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తమకు సంబంధం లేని విషయాల్లో చౌకబారు మాటలు విడచి పెట్టాలని సూచించారు. పెద్దకొండామర్రి సర్పంచ్ జయసుధ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి మాజీ ఎంపిపి రుక్మిణమ్మ వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకట్రమణ దుర్గసముద్రం చెంగారెడ్డి కో ఆప్షన్ సభ్యులు షాదిక్ బాషా మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రా రెడ్డి సర్పుచులు ఓబుల్ రెడ్డి రఘురామి రెడ్డి సమీర్ భాషా, నాయకులు శంకర్ రెడ్డి చిట్రెడ్డిపల్లి కృష్ణప్ప శెట్టిపేట శంకర సుబ్రహ్మణ్యం రాజు దుర్గసముద్రం అమరనాథ్ ప్రభాకర్ రెడ్డి వెంగళపల్లి శ్రీనివాసులు శ్రీరాములు రెడ్డి, ఓదులపేట శేషాద్రి తానాయిండ్లు వెంకటేష్ రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపే సింగల్ విండో ప్రమాణ స్వీకారం.

**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05:**
పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం. మండల పరిధిలోని సింగల్ విండో బ్యాంకులకు చైర్మన్గా నియామకమైన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం ఈనెల ఆరవ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వీకోట లోని సింగల్ విండో బ్యాంక్ నందు, సింగల్ విండో బ్యాంక్ చైర్మన్గా నారాయణస్వామి, డైరెక్టర్లుగా మూర్తి,. జయప్పలు ప్రమాణ స్వీకారం చేస్తారని, అనంతరం 10:30 గంటలకు ముదరం దొడ్డి సింగల్ విండో చైర్మన్‌గా హరినాథ్ రెడ్డి డైరెక్టర్లుగా రాధాకృష్ణ, చిన్నబ్బ ప్రమాణ స్వీకారం చేస్తారని కావున ఈ కార్యక్రమానికి మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, సభ్యులు, రైతులు విచ్చేసి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

## సిపిఐ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు 05:**
రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద స్మార్ట్ మీటర్లు వద్దు ప్రజలపై విద్యుత్ బాధలు వద్దు-కూటమి నేతలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచాలని ఆగష్టు 11వ తేదీన ఎస్పిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు స్మార్ట్ మీటర్లు వద్దు అని స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి ఎలాంటి కేసులు లేకుండా రానున్న తెలుగుదేశ ప్రభుత్వం చూసుకుంటుందని, ప్రతి మీటింగ్లో మాట్లాడిన మంత్రి లోకేష్ మౌనం వహిస్తున్నారన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వేదిక కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని అందులో భాగంగా ఈనెల 11వ తేదీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్దపెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ మరియు అన్ని పార్టీల నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ చంద్రశేఖర్ రెడ్డి, మండల నాయకులు కార్తీక్, సెల్వ, సుబ్బరాజు,చంద్రకళ, అమ్ములు, భాను, రమణ, గంగా, మనీ, మున్ని, గంగాధరం, వేలంగని, రతనమ్మ, వెంకటమ్మ, శివగామి, రాణమ్మ, మునెమ్మ, రాజేశ్వరి, రాములమ్మ, గంగా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల తీరు మారాలి...సేవలు మెరుగ్గా ఉండాలి

### పేషంట్ల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలి
### పలమనేరులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు
### ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం... ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు 05:**
పలమనేరు ఏరియా ఆసుపత్రిలోని కొంతమంది వైద్యుల తీరు మారాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ఆయన ఆయన కార్యాలయంలో మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు వైద్య సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొంతమంది సిబ్బంది పనితీరు సరిగా లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పెషేంట్ల పట్ల డాక్టర్లతో పాటు సిబ్బంది మర్యాద పూర్వకంగా మెలగాలని, సమస్యలతో వచ్చే వారిపట్ల సానుకూలంగా స్పందించి వైద్య సేవలు అందించాలన్నారు. ఇక ఆసుపత్రికి అవసరమైన సోలార్ సిస్టమ్, ఆక్సిజన్ పైప్ లైన్, అంబులెన్సు, బెడ్లు తదితరాల ఏర్పాటుకు ఎంతమేరకు నిధులు అవసరమవుతుందో ఎస్టిమేషన్ వేయాలన్నారు. ఇక ప్రధానంగా పలమనేరు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 200 మంది దాకా డయాలసిస్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని డయాలసిస్ కేంద్రాన్ని ఇక్కడే ఏర్పాటు చేసేలా ఇప్పటికే ఆరోగ్య శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఇక (ఎన్ హెచ్ ఎం) నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మరిన్ని సదుపాయాలు ఆసుపత్రికి రానున్నాయని ఇవి కాకుండా ఇంకా ఏదేని అవసరాలు ఉన్నట్లయితే తెలియజేస్తే వాటి ఏర్పాటుకు కృషి చేద్దామని ఏరియా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని అయితే ఆసుపత్రికి మంచి పేరును తెచ్చేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి, వైద్యులు యుగంధర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ తదితరులున్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 05:**
అన్నమయ్యజిల్లా పీలేరునియోజక వర్గంలోని కెవిపల్లి మండలం వగ్గళ్ళ కరిమా కళ్యాణ మండపం నందు గురువారం బాబు షురూటి మోసం గ్యారంటీ కార్యక్రమంవిజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ పెద్ది రెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. ఈ సమా వేశానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వచ్చి ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## వీకోట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ.



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు05:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి నాటు కోళ్ల పెంపకంలో భాగంగా పెరటి కోళ్లను మహిళా సమాఖ్య సంఘాలకు అందించాలని నిర్ణయించుకున్నారు. పెరటి కోళ్ల పెంపకాన్ని మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు అందించడ మైనది. వీటి పెంపకం ద్వారా మహిళలకు ఆదాయంతో పాటు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక పోషక విలువలు పెంపొందించేందుకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని అధికారులు పేర్కొన్నారు. పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని వీకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏ ఎమ్ రంగనాథ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ రామచంద్ర నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ రాంబాబు, మండల ప్రచార కార్యదర్శి ఈశ్వర్ మరియు డి ఆర్ డి ఏ వెలుగు ఎపిఎం లావణ్య, రామకృష్ణ, కాంతారావు, వెంకటేశు, రవికుమార్, శివకుమార్, హేమ మరియు మండల సమాఖ్య ఓబి లు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# తప్పుడు సాక్ష్యాలతో కేసులు..

# బాబు పాలనంతా అన్యాయమే

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఉన్నాయి. న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు. అడకపోతే అమ్మైనా అన్నం పెట్టదు. కోరకపోతే దేవుడైనా వరం ఇవ్వడు. పిటిషన్ వేయకపోతే, మీరు వాదనలు వినిపించకపోతే న్యాయం కూడా దక్కదు. న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం. చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. తమకు వ్యతిరేకులని తెలిస్తే చాలు జైళ్లలో వేస్తున్నారు. నీచమైన సంస్కృతిని మనం చూస్తున్నాం.

**బెదిరింపులతో తప్పుడు కేసులు..**

ఒక మనిషిని జైల్లో పెట్టడం అంటే వారి పరువు, ప్రతిష్టలతో ఆడుకోవడం. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. తప్పుడు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో నడిపిస్తున్నారు. ప్రలోభాలు పెట్టి, బెదిరించి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా కేవలం తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఇలాంటి పరిస్థితులు చూస్తున్నాం. బాధితుల తరఫున న్యాయవాదులు నిలబడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులుగా మీ బాధ్యతలు మరింత పెరిగాయి. ఈ సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు. మన ప్రభుత్వం హయాంలో మనం అనేక రకాలుగా న్యాయవాదులకు తోడుగా నిలిచాం. లా నేస్తం పేరిట న్యాయవాదులకు అండగా ఉన్నాం.

**అట్టడుగు వర్గాలకు తోడుగా నిలిచాం.**

జీపీలు, ఏజీపీల్లో అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చాం. న్యాయవాదుల సంక్షేమ నిధికోసం రూ.100 కోట్లు



కేటాయించాం. ఇన్సూరెన్స్ కోసం 1/3 వాటాగా మన ప్రభుత్వమే ఇచ్చింది. ఇన్ని రకాలుగా మనం న్యాయవాదులకు మేలు చేశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాదిరిగా న్యాయవాదులను కూడా మోసం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానివి అన్నీ అబద్ధాలు, మోసాలే. అన్ని రంగాల్లో తిరోగమనమే. లా అండ్ ఆర్డర్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పురోగతి, అభివృద్ధి అన్నవి కనిపించడం లేదు. అవినీతి విచ్చలవిడిగా ఉంది.

**పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు..**

జగన్ 2.%వా%లో మీ అందరికీ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకి పనిచేసే వారికి డేటాబేస్ పెడుతున్నాం. దీని ఆధారంగానే వీరికి గుర్తింపు ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకోసం ఎవరు పనిచేస్తారో, వారికి ప్రాధాన్యత ఉంటుంది. మరి కొద్ది రోజుల్లో యాప్ కూడా విడుదల చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా.. ఆ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. తన దగ్గరున్న ఆధారాలను, సాక్ష్యాలను యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆటోమేటిక్‌గా ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలోకి వస్తాయి. అన్యాయాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టించిన వ్యక్తికి కూడా అర్థం కావాలి.

**లిక్కర్‌లో భారీగా అవినీతి..**

లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉంది. ఎంఆర్‌పీ రేట్లకు మించి అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలోనూ వీధికి ఒక బెల్టుషాపు ఉంది. బెల్టుషాపులకూ వేలం వేస్తున్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూములు నడుపుతున్నారు. అక్కడ కూడా ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా అమ్ముతున్నారు. ఉచిత ఇసుక పేరిట దోపిడీ చేస్తున్నారు. ఉచిత ఇసుక ఎవరికి చేరుతోంది?. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారు.


**అమరావతిలో కమీషన్ దందా..**

అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతోంది. చదరపు అడుగుకు రూ.4వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయి. అమరావతిలో చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. మనం రూ. 2.49లకు పీపీఏ చేసుకుంటే, దానిపై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రూ.4.60 పైసలకు పీపీఏ చేసుకుంటున్నారు. అవినీతికి అంతులేకుండా పోయింది. నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్, మైనింగ్, పరిశ్రమలు నడపాలన్నా.. కమీషన్లు ఇవ్వాల్సిందే. పోలీసులు దగ్గరుండి వీటికి సహకరిస్తున్నారు. కళ్ల ముందే కరప్షన్ కనిపిస్తోంది అని ఆరోపించారు.

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ “పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటుంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు.



గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి అని సీఎం సూచించారు. ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా అని ముఖ్యమంత్రి అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే పి.ఇ.ఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

## ఘనంగా ప్రపంచ తల్లి పాల వారోత్సవ కార్యక్రమం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05: పుట్టిన గంటలోపే శిశు వుకు తల్లి(ముర్రి)పాలు పట్టించాలని తల్లిపాలు అమృతంతో సమానమని పీ ఇ ఎస్ ఆసుపత్రిలోని ప్రముఖ పీడియాట్రిషన్ డా. రూపకుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక నాటారు వీదిలోని అంగాల పరమేశ్వరి దేవాలయం నందు సభను ఉద్దేశించి తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ తల్లి పాలు అత్యంత శ్రేష్టమైనవి, తల్లిపాలని శిశువులకు అమృతతుల్య మైనవన్నారు. తల్లిపాలు జీవితకాలం పని చేసే టీకా గా భావించాలన్నారు, ప్రతి శిశువు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు, జ్ఞాపకశక్తి పెరిగేందుకు దోహదపడు తాయన్నారు. ఆరునెలల పాటు శిశువుకు రోజు తల్లి పాలు తాగించాలని, ఈ పాలలో విటమిన్ ఏ అధిక మోతాదులో ఉండడం వల్ల పిల్లల కళ్ళు ప్రకాశ వంతంగా ఉంటాయని 6 నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు. నీళ్లు, తేనె, గ్లూకోజ్ నీరు, జంతువుల పాలు, బయట విక్రయించే పాలు వంటివి ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యం పాడవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ మహేష్ అంబ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయన్నారు.

తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరక ఎదుగులకు ఉపయోగ పడతాయన్నారు. ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరగడానికి తల్లి పాలు ఎంతో దోహదపడ తాయన్నారు. తల్లి పాలు అవగాహన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగుతుందనీ, తల్లి పాలు శిశువులకు ఎంత ముఖ్యమో దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యమ న్నారు. స్థానిక నాయకురాలు తిరుమగల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారికి,పి.ఇ.ఎస్ హాస్పిటల్ బృందానికి సభకు హాజరు అయిన తల్లులకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, కోశా ధికారి లెనిన్ బాబు,డైరెక్టర్స్ సెంథిల్ కుమార్,శివ,జయరాం నాయుడు,కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లియో క్లబ్ కోఆర్డినేట ర్స్ మాధవన్,గంగాధర్,స్థానిక నాయకు లు మునెప్ప ,ప్రకాష్ ,సురేష్,కుమార్ పి. ఈ. ఎస్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.




## మరింత కొత్తగా..

## వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్లు అందిస్తున్నట్లు తెలిపారు.

**పంపిణీ ఇలా...**

మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

**అమరావతి:** అమరావతిలో పనులు జరగట్లేదని అసత్యప్రచారం చేసే వాళ్లు .. వచ్చి కళ్లతో చూడాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సూచించారు. రాజధాని అమరావతిలో వివిధ కాలువల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడిందని వెల్లడించారు. ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సింగపూర్‌లో ఉన్న అత్యున్నత నిర్మాణ ప్రమాణాలు ఇక్కడ అమలు చేస్తామని వెల్లడించారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతుల సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## అందుకే ఆరాటపడుతున్న జగన్



**గుడివాడ, ఆగస్ట్ 05:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతే కానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. 2024లో జగన్ నుండి.. ఏపీ ప్రజలు విముక్తి పొందారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే.. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు కోరుకుంటారని వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని భావనతో.. రాష్ట్రంలో అశాంతి, అరాచకం సృష్టిస్తున్నారంటూ వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా? అంటూ వైఎస్ జగన్ ఈ సందర్భంగా నిలదీశారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు పెదన, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లోని కాలువలు, లాకులకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా గ్రామస్తుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి నిమ్మల వెంట పెదన,గుడివాడ ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము ఉన్నారు.

## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి



-మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని, ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హాజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2,222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను సకాలంలో తీసుకోవాలని వక్ఫ్ బోర్డు సిఈవో కు మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మైనారిటీ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# జిల్లాలో పిల్లల రక్షణ, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి

బాల్య వివాహాలను అరికట్టాలి
బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం ద్వారా
సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన చర్యలు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
పోక్సో, అత్యాచార బాధితుల కుటుంబాలలో ధైర్యం
నింపడం నైతిక బాధ్యత
ఎస్ పి మణికంఠ చందోలు




**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05**

జిల్లాలో మిషన్ వాత్సల్య లో భాగంగా 18 సంవత్సరాల లోపు పిల్లల రక్షణ సంక్షేమం ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా స్థాయి పిల్లల సంరక్షణ, సంక్షేమ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, ఐసిడిఎస్‌పిడి వెంకటేశ్వరి, జెడ్‌పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిఈఓ బి.వరలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనాథ పిల్లలు, చైల్డ్ లేబర్, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలన్నారు. ఆగస్టు నుండి ప్రతినెల పిల్లల అపహరణ, అత్యాచారాలు, వేదింపులకు సంబంధించి వివరాలను అందించాలన్నారు. జిల్లాలో 8 నుండి 10శాతం చైల్డ్ ప్రెగ్నెన్సీ కేసులు నమోదవుతున్నాయని, అబార్షన్‌లు జరుగుతున్నాయని తెలిపారు. బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎంఎస్‌కేల ద్వారా అవగాహన చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ హాస్టళ్లను అధికారులు స్వయం గాతనిఖీచేసి పిల్లల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో భాగంగావిద్యార్థులు వారి ఇంటి వద్ద, పాఠశాలలో, హాస్టళ్లలో ఎదుర్కొంటున్న సమస్యలను చాకచక్యంగా అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ప్రైవేట్ సంక్షేమ సంస్థల ద్వారా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సమస్యపరిష్కారంలో భాగంగా సమస్య జరిగి న ప్రదేశాలను గుర్తించి వారి కుటుంబాల దగ్గరకు వెళ్ళి కౌన్సెలింగ్ ఇవ్వడం, అత్యవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర వైద్యం, ఆవాసం వంటి ఖర్చులను ప్రభుత్వం నుండి భరించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోక్సో, అత్యాచార బాధితుల కుటుంబాలలో ధైర్యం నింపడం నైతిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తలిదండ్రులు కొంత మంది చదవ లేదని, మానసిక సమస్యలు ఉన్నాయని, బంధుత్వం అని ఇతర కారణాల కారణంగా మైనర్‌లకు వివాహం చేస్తున్నారన్నారు. జిల్లాలో సమస్యాత్మక 180 ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, కమిటీ సభ్యుల ద్వారాఅవగా హన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. 80కి పైగా ప్రభుత్వ బాలికల, మహిళల సంక్షేమ హాస్టల్‌లు ఉన్నాయని, వీటిని బయట వైపు నుండి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, వీటితోపాటు ప్రైవేట్ హాస్టళ్లను కూడా పర్యవేక్షిస్తున్నా మన్నారు. పోక్సో మరియు అత్యాచార కేసులకు సంబంధించి కమిటీ సభ్యులు సమస్య ప్రదేశాలకు వెళ్లి అసలైన బాధితుల వివరాలను నిర్ధారించడంలో సహకరిం చాలన్నారు. మిషన్ ట్రేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 18 సం.ల లోపు పిల్లలను గుర్తించి వారిని పరీక్షించి, స్టేట్మెంట్ రికార్డు చేసి చట్టం ప్రకారం న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బైరెడ్డి పల్లి సింగిల్ విండో కార్యవర్గం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05:**

పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేర్ మండలం బైరెడ్డిపల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు మంగళవారం సన్మానించారు. బైరెడ్డి పల్లిసింగిల్ విండో చైర్మన్‌గా నాగ రాజు, డైరెక్టర్లుగా దివాకర్ రెడ్డి, విశ్వనాథ్ గౌడ్‌లు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసివారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లి మండల నాయ కులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, రఘుచంద్ర గుప్తా, భువన చంద్రగౌడ్, గోవింద స్వామి, శేషు, మంజునాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, అరుణ్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ కార్మికులు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు05:**

మున్సిపల్ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ వేతనాలు ప్రభుత్వం పెంచడాన్ని హర్షిస్తూ స్థానిక మున్సిపల్ కార్మికులు మంగళవారం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలసి సన్మానించారు. ఆ మేరకు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన్ను కలసిన వారు శాలువలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజే శారు. వేతనాలను పెంచాలని తాము చేపట్టిన ఆందోళనలను గుర్తించి ప్రభుత్వంవేతనాలనుపెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని మా విధులను మరింత మెరుగ్గా నిర్వహించి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు ప్రసాద్, రాజా, చిన్నీ, మురుగేష్, రాజేష్, వెంకటేష్, జీవా, షహరా భాను, భార్గవి, తులసి తదితరులున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు.



**పల్నాడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 05:**

పల్నాడుజిల్లా మాచర్ల పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో APIJA రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా మాట్లాడుతూ వారపత్రిక, మాసపత్రిక, దిన పత్రిక, డిజిటల్ మీడియా, యూట్యూబ్ న్యూస్ ఛానల్స్, వారికి కూడా అక్రిడేషన్ కార్డుమంజూరు చేయాలని, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు బస్ పాసులు, మంజూరు చేయాలని అదేవిధంగా జర్నలిస్టురక్షణ కొరకు ప్రత్యేక చట్టాలు అమలుపరచాలని, జర్నలిస్టు భీమాపథకం ద్వారా 50 లక్షలు వరకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేటట్లు, విశ్రాంతి జర్నలిస్టుకు 20వేల రూపాయల గౌరవ వేతనం ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు.

## కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మిషన్ వాత్సల్య ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం

జిల్లాలో మిషన్ వాత్సల్య కింద 21 మందికి సహకారం

తల్లిదండ్రులను కోల్పోవడం భరించరాని లోటు..కష్టాలను దాటి ముందడుగు వేయండి భవిష్యత్తు బాగుంటుంది జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగస్టు 05:**





కోవిడ్ మహమ్మారి బారినపడి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు భరోసా కల్పించేలాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నాయని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్యలో భాగంగా బాధితులు వారి సంరక్షకులతో జిల్లా కలెక్టర్ ఐసిడి ఎస్‌పిడి, వెంకటేశ్వరితో కలసి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లి దండ్రులు ఇరువురినీ కోల్పోయిన 21 మంది పిల్లలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని, వీరికి ఒక్కొకరికీ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. మిషన్ వాత్సల్య ద్వారా బాధిత పిల్లల ఆరో గ్యం, విద్య, తదితర అంశాలపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయినలోటు తీర్చలేనిదని, కష్టాలను అధిగమించి ముందుకు వెళితే భవిష్యత్తు బాగుం టుందన్నారు. బాధితుల సంరక్షకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలన్నా ప్రభుత్వానికి నివేదించి సహకారం అందిస్తామ న్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఐసిడిఎస్ అధికారులను, జిల్లా కలెక్టర్‌ను కలవవచ్చున్నారు. బాధితుల సాధికారతకు ప్రభుత్వం తోడుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగదు జమ చేసిన పోస్ట్ ఆఫీసు పాస్ బుక్‌లను బాధితులకు అందజేశారు. ప్రభుత్వం అందించిన సహకారంతో బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని తెలిపారు.

## శ్రీవరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సునీత్ కుమార్

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 05:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించేందుకు మంగళవారం కాణిపాకం ఆలయ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళి మోహన్,ఎస్‌పి మణికంఠ చందోలు, ఆలయ ఈవో పెంచల కిషోర్ తదితరులు హాజరయ్యారు.

## కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ (ఐఎఎస్) కుప్పంలోని ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా పరిశీలన



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05:**

మంగళవారం సాయంత్రం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్, కుప్పం ఆర్‌ఎంకె నగరలోని ఎస్సీ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌ను మునిసిపల్ కమిషనర్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన వికాస్ మర్మత్, వారికి అందుతున్న భోజనం,వసతుల గురించి వివరంగా విచారించారు. విద్యార్థులు భోజనం రుచి, నాణ్యత, హాస్టల్ నిర్వహణపై తమ అభిప్రాయాలను చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆడుకునేందుకు ప్రదేశం లేదని చెప్పడంతో, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంటనే అక్కడికక్కడే రూ.2 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్శనలో హాస్టల్ పరిస్థితులను సమీక్షించి, మరిన్ని వసతుల కల్పన కోసం తగిన చర్యలు తీసుకుంటామని వికాస్ మర్మత్ తెలిపారు.

## మాట తప్పని,మడమ తిప్పని నేత చంద్రన్న

ఒక్క ఏడాదిలోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలుపరిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు
టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా




**రాయచోటి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05:**

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా ఒక్క ఏడాదిలోని నెరవేర్చిన నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజక వర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుంచి కొత్తగా 1, 09,155 వితంతువుల పెన్షన్‌లు పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు.అలాగే ఆగస్టు 2 వ తేదీన 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ.7 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. అంతేకాక ఆగస్టు 7న 65 వేల మంది చేనేత కార్మికులకు 200 నుండి 500 యూనిట్లు వరకు ఉచిత కరెంటు పథకం అమలు చేయబోతున్నారని తెలిపారు. అలాగే మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మొదలవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తుంటే వైసిపి నాయకులు భయంతో ఏమి మాట్లాడాలో దిక్కుతోచక సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని చెప్పడం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందన్నారు. చంద్రబాబు పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కొనియాడారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు ప్రకటనలు, అసత్యపు ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు అమీర్,రౌఫా,హైదర్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05:**

ఎస్.వి.యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతానాగరాజ్ తెలిపారు. బీకాం (సి ఎన్ ) నందు ఎస్. హరిష్ -9.35 పాయింట్స్, సి సి ఎ)బిసిఏ నందు ఎస్.ప్రియాంక- 9.05 పాయింట్స్, ఎస్. భావన - 9.05 పాయిం బిఎస్సీ (సి ఎస్) నందు 6. పూర్ణిమా-8.45 పాయింట్స్‌బిబిఎ నందుఎం. సింధూ - 8.40 పాయింట్స్, బిఎస్ సి(che) నందు ఎం. పళని - 6.80 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించా రని తెలిపారు.ఈ అత్యుత్తమ ఫలితాల ను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ఛైర్ పర్సన శాంతానాగరాజ్, వైస్ చైర్మెన్ సాగ రాజ్, ప్రిన్సిపాల్ డి.సుదారాణీఅభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిష్టిగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం ఎమ్మెల్యే

డ్వాక్రా మహిళలకు రూ.2.93 కోట్లు శ్రీనిధి చెక్కులు పంపిణీ
రైతులకు అన్నదాత సుఖీభవ రూ.3.25 కోట్లు పంపిణీ

**బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05:**



సీఎం చంద్రన్న చిత్రపటానికి రైతులు, మహిళలు పాలాభిషేకం. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చినాయుడు కండ్రిగ మండల సాదారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో అక్కచెల్లెమ్మలకు రూ.2.93 కోట్లు శ్రీనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాత సుఖీభవ మండల మెగా చెక్కు రూ.3.25 కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 15 నుండి మహిళలకు ఉచితబస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రాష్ట్రంలోని రైతుల గుండెల్లో స్థానం సంపాదిం చుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగక ముందే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి తమ అధినేత ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల నుండి శభాష్ అనిపించుకున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇంటి పట్టాలను ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళలు, అన్నదాతలతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించండి

ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు జిల్లా చిత్తూరు ప్రెస్ క్లబ్ జేసీకి వినతి పత్రం సమర్పణ




**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 05:**

జర్నలిస్టుల డిమాండ్స్‌డే కార్యక్రమాన్ని చిత్తూరు ప్రెస్‌క్లబ్ చిత్తూరుజిల్లాఏపీయూడబ్ల్యూజే ఆధ్వ ర్యంలో మంగళవారం చిత్తూరులోని కలెక్టరేట్ వద్ద నిర్వహించారు. కలెక్టరేట్‌లో జేసీ విద్యాధరికి జర్నలిస్టుల డిమాండ్లపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు లోకనాథం మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలని, ఇంటి పట్టాల మంజూరు, ఆరోగ్య, ప్రమాద భీమా వర్తింపు, విశ్రాంత జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు మొదలగు న్యాయపర మైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నియం త్రణకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా స్థాయి కమిటీనినియమించి సమావేశాలు జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు రమేష్ బాబు, కాలేశ్వర్ రెడ్డి ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ,రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శివకుమార్, చిత్తూరు ప్రెస్ క్లబ్ సభ్యులుసీనియర్ పాత్రికేయులు జీకే.శివ, డి.పవన్ కుమార్, శివప్రసాద్, మహేష్, సురేష్, హరీష్, నవీన్, కృష్ణ సింగ్, చంద్రశేఖర్, చంద్ర ప్రకాశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామకృష్ణ



**బాలాయపలి చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 05:**

వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని బాలాయపల్లి మండలం భైరవరం గ్రామం నందు వెంకట గిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా దాతలు దాసరి పెంచలయ్య దాసరి వెంకటేష్ ఇచ్చిన క్రీడా సమ దుస్తులను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వలన శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా కలుగుతుంది అన్నారు. ఏం.ఇ.ఓ మాట్లా డుతూ ఆటలు కూడా పాఠ్యప్రణాళికలో భాగమే అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతలకు అభినందనలు తెలుపు తూ మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆశించారు.అలాగే తన వెన్నంటే ఉండి ప్రోత్సహించిన పంచాయతీ సెక్రెటరీ నరేష్ ఉపాధ్యాయిని ప్రసూనకి సభా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయపల్లి మండల ఎంఈఓ 1 జి నాగేశ్వరరావు, ఎంఈఓ 2 ప్రదీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వీరభద్రయ్య ఎస్ఎంసి చైర్మన్ సగం ప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ నరేష్ ప్రసూన మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143